# Visalandhra

**The Future of Retirement**
*The power of planning*



# ప్రణాళికతోనే చక్కటి శేష జీవితం



హైదరాబాద్ (వివి) : 'ఫ్యూచర్ ఆఫ్ రిటైర్‌మెంట్ దిపవర్ ఆఫ్ ప్లానింగ్' పేరిట నిర్వహించిన అధ్యయనాన్ని కెనరా హెచ్‌ఎస్‌బిసి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నేడిక్కడ ఆవిష్కరించింది. ఈ అధ్యయనంలో పలు విశేషాలు వెల్లడయ్యాయి. ఈ అధ్యయనం ప్రకారం, అంతర్జాతీయంగా ప్రతీ ఇదురుగరిలో ఒకరికి తమ రిటైర్‌మెంట్‌కు అంతగా సన్నద్ధం కాలేదని భావిస్తుంటారు. పదవీవిరమణ తరువాత తగు విధంగా ఆర్థిక అవసరాలకు తీర్చుకోలేకపోతున్నామని 64శాతం మంది అంగీకరించారు. మొత్తం 17 దేశాల్లో ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న భారతీయులు మాత్రం ఎంతో ఆశావహ దృక్పథంతో కన్పించారు. రిటైర్ అయిన తరువాత ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందుల నుంచి అంతగా ఆందోళన చెందని అత్యుత్తమ ప్రణాళికవేత్తలుగా కనిపించారు. తమ రిటైర్‌మెంట్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆర్థికంగా తగిన రీతిలో సన్నద్ధంగా ఉన్నట్లు 74శాతం మంది భావిస్తున్నారు.

ఈ విషయంలో ఆసియా పసిఫిక్‌లో భారతీయులు ద్వితీయస్థానం పొందడం విశేషం. పదవీవిరణ అనంతరం జీవితంలో తాము తమ తల్లిదండ్రుల కంటే కూడా మెరుగైన జీవితాన్ని గడుపగలమని 69 శాతం మంది భావించారు. భారతదేశంలో మాత్రం తాము వృద్ధాప్యంలో నాటి పరిస్థితులను తట్టుకోగలమో లేదో అనే బాధను 51శాతం మంది వ్యక్తం చేశారు. ప్రతి10 మందిలో ఒకరు విమరణ అనంతరం కూడా తమ అవసరాలు తీర్చుకునేందుకుగాను ఉద్యోగం చేయాలనే భావిస్తున్నారు.